Regd. No. H.NL. 118 | విడిప్రతి 60 పైసలు | 9-10-1981 శుక్రవారం

ఎన్నెన్నో సరిక్రొత్త డిజైన్ల
"విమల్" వారి ప్రత్యేక సృష్టిని
దసరా పండుగకు
కొని ఆనందించండి!
—అధరైజుడు షోరూం—
VIMAL
A RELIANCE PRODUCT
విమల్ సిల్క్ హౌస్
కాపువీధి, నెల్లూరు. ఫోన్ : 2420

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 52 | సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 41



2 తేది నెల్లూరులో రైల్వేమంత్రి శ్రీ జనార్దనరెడ్డి ఆవిష్కరించిన ఆంధ్రకేసరి ప్రకాశం పంతులు కాంశ్య విగ్రహం.

# ఉద్వాసన జాబితాలో ఎవరు?

ఆపరేషన్ చేతురా! కిరాయి మొంతుగా వర్గాన్ని కుదించేస్తారు. ఆ విషయం తెలియని వ్యక్తి శిరశర్మ జరిగిందని వంతో విన్నా మనం ఏమీ చేయజాలం. ప్రస్తుతం ముఖ్యమంత్రి అంజయ్య పరిస్థితి అలాగే వున్నది. ఈనెల 8 వ తేదీన ఆయన ఢిల్లీ వెళ్ళి, విదేశాలనుంచి తిరిగి వస్తున్న ప్రధానికి స్వాగతం చెబుతారు. తదుపరి రాష్ట్ర వ్యవహారాలు మాట్లాడతారు. ఇందులో ప్రధానాంశం మంత్రులలో 7 గురిని తగ్గించడం ఎవరెవరు పోతారో చూడాలి. కేంద్ర [illegible] ప్రస్తుత మంత్రి మండలిలోని ఆర్థికశాఖ మంత్రి కె ప్రభాకరరెడ్డికి ఉద్వాసనతప్పదంటున్నారు. ఆయన ప్రభుత్వ గృహం నుంచి మలక్ పేటలోని స్వగృహం చేరుకున్నారు. ఇల్లు ఇంకా విస్తరించి కడుతున్నారు. సొంత యిల్లు వున్న మంత్రులందరూ చేసేపనే యిది. కాని, పట్టుబట్టి అనంతపురంయూనిటికి వచ్చిన ప్రభాకరరెడ్డి స్వగ్రామానికి పోవడం కేవలం ఏమీలేనట్లు

ఆయన్ను తొలగించరాదని అధిష్టానవర్గం కోరిందని, ఆయన మరీ ప్రతిభించి వ్యవహరిస్తున్నారని అంటున్నారు. [illegible] శ్రీరామమూర్తి, అర్జునదాసులో [illegible] రికి తిరోగమనం తప్పదంటున్నారు. విలా

*** హైదరాబాదు లేఖ ***

కొట్టిపారేయడానికి వీలులేదు. ఈయనపై చాలా విద్యార్థులున్నట్లు, వరద్ వేగ్ కు అనుకూలురు అయినట్లు కేంద్రం భావిస్తున్నది.

రాజధానిలో అంజయ్యకు సన్నిహితుడనుకుంటున్న పి. జనార్ధనరెడ్డి (యూత్ సర్వీసెస్ మంత్రి) మరీ విజృంభించారు. అను వీరిద్దరూ కలిసి టి. జె. పి. కి అప్పగించడమే ప్రధాన నేరం అంటున్నారు. మొత్తంమీద అంజయ్య మంత్రి మండలి పాకీగపాగే అవకాశం లేకుండాపోయింది.

అంజయ్య ఒక సంవత్సరం పరిపాలించినందుకు సూచనగా ఉత్సవాలు జరపాలని ఇంద్రసేనారెడ్డి పూనుకున్నారు.

ఆయన శ్రీకాళహస్తి అద్యక్షుడుగా ఇష్టం వచ్చినట్లు సంచరిస్తూ వ్యవహరిస్తున్న సంగతులు కేంద్ర దృష్టికి రావడం, అవడిని మంచిగా [illegible]ంచమని సూచించినట్లు తెలుస్తున్నది సమాశ్వకూడా మొదలయ్యాయంటున్నారు.

అంజయ్యకు "ఇంటిదొంగ"గా పరిణమించిన పరౌర మంత్రి ఎం. ఎం. హాషిం, కొందరు జర్నలిస్టుల ద్వారా ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా రాయిస్తున్నారని వార్తలు వస్తున్నాయి హాషిం ఇటీవల ఆర్.హెచ్. ఖాన్ అనేవ్యక్తికి అరెస్టు చేస్తే రాజీనామా యిస్తానని అంజయ్యను బెదిరించాడట సంవత్సరం క్రితం ఆదాయపుపన్నువారు దాడిజరిపి, పట్టుకున్న కాగితాలు ఇత

—తరువాత 10 వ పేజీలో

విజయీభవ — విజయదశమి శుభాకాంక్షలు — దిగ్విజయీభవ

## S. V. ఫైనాన్స్ కార్పొరేషన్

448/28 రామమూర్తినగర్ (RTO ఆఫీస్ వెనుకవైపున) - నెల్లూరు-3

విజయదశమి శుభసందర్భంగా మా ఖాతాదారులకు శ్రేయోభిలాషులకు
హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుకొనుచూ
మీ అభివృద్ధికి మమ్ము ఉపయోగించుకోవలసిందిగా ప్రార్థిస్తున్నాము.

★ ట్రాన్స్‌పోర్ట్ ఆపరేటర్లకు అపూర్వ అవకాశం ★

సరిక్రొత్త, పాత లారీలు, బస్సులపై "హైర్ పర్చేజ్" పద్ధతిపై
మద్రాస్ కంపెనీలకంటే సరసమైన వడ్డీతో ఫైనాన్స్ ఇవ్వబడును.

నెల్లూరు దశరథరామిరెడ్డి,
మేనేజింగ్ పార్టనర్, - ఫోన్ : 2657.

# ఖాలిస్తాన్ పైత్యం-హిందూ రాష్ట్రం మాయ!

చుండి జగన్నాథం

ఖాలిస్తాన్, గురుద్వారా సంకేతి వారా ఈ పైత్య ప్రకోపాన్ని ప్రదర్శిం చేసి అగ్రిపర్ లో జరిపినవారిలాగ దశంతం తరువాత దేశభక్తి పుట్టించిన ఉద్రేకంతో ఉద్యమకారియాగినవారి వారమలా ఈ పైత్యకారులు సంపూర్ణ స్వాతంత్ర్య లోక దేశంలోని సిఖులందర్నీ దేశవు వెలు మూలలనుండి రప్పించుకుని పరిపాలించుకోవచ్చునని వెల్లడమ్యేవరికి, తవ పౌర జాబును గ్రహించుకుని కారాగిగ తిరి వెళ్ళారట.

ఆ రోజులలో ఒక అభిప్రాయం కలి గ్యాన్ని అమోదించిన వారి తర్వాత రెండవతరం వారేనా ఈ అనుబద్ధ వద వాని వల్కినవారు! సంజాబ్ కేసరి లాలా లాజపతిరాయ్, అమరవీరులైన భగత్‌సింగ్ గురు గన్న తల్లి బిడ్డలేనా చిద రకు ఈ విలువ కోరేది?

స్వరాజ్యం వచ్చిన కొత్తల్లో మాస్టర్ తారాసింగ్ ఇటువంటి కోర్కెనే ఒకసారి వెల్లడించినప్పుడు సర్దార్ వల్లభభాయ్ పటేల్ సద్దు చప్పుడు వస్తేట. సిఖిస్తాన్ గిరమీదట దానిని తర్కించటానికి దోషం కనిపిస్తే వెంటనే సవరించుకునే వారు ఈ రోజులలో అభిప్రాయాలను అర్థాలు వేరు. అవి రావడమే చిత్రంగా వస్తాయి. మరీ విచిత్రంగా వ్యాపిస్తాయి నోటికి అడుపే లేదు.

అంతేగాక, ఏదో కారణంవలన మన వ్యక్తులువస్తే అవి చిలికి చిలికి గాలి వానగా మారి ఒక విపరీతమైన కోర్కెలై వశిత్వకరం కావచ్చును.

ఇద్దరు పెద్ద పింగుల కలుసుకొనే చిన రకు ఇదా వర్క వసా వ... పైనుండి గోధుమలు తెప్పించినందువల్ల పంజాబీ సిక్ రైతులకే 'నష్టపడితారా'? హిందూ రైతులు తదితరులు నష్టపడలేదా? అదొకకారణమా, ఖాలిస్తాన్ కావాలన దానికి?

విరంతారీదాదాను లాలాజగత్‌నారాయణను చంపినపాపం దహిస్తుంది. పెరంకరద మేల్కొన్న సిక్ నాయకులు ఖాలిస్తాన్ వ్యాపారాన్ని హగిగచేతంత్రాన్ని విమానాలను వశిచ్చేందే దుష్ప్రచారం చేసే వరకువచ్చిన సంఘానన్నీ గట్టిగావిరసించి, వింటించి పట్టుదలతో వ్యవహరించి వంటా లను, భారతదేశాన్నీ కాపాడుతారా లేక రెంటికి అవకాశం కలిగిస్తారా?

మేల్కొల్పు వచ్చినట్లే వార్తలందు తున్నవి. ఇటీవల ప్రధానమంత్రి తిరిగివచ్చే అప్పటికి పరిస్థితి అదుపులోకి వచ్చునుందని ఆశింతాం.

° ° °

వెర్రి వేయిపిదాలన్నారు ఖాలిస్తాన్ వెనక పైత్యంవుందని తెలుసుకున్నాం. 'హిందూరాష్ట్రం' వెనకవున్నది మాయ. ఈ జగత్తులోని మాయనుగూర్చి ఎంతో గ్రంథంవున్నది ఇక దానిలో వనిలేదు. ప్రత్యక్షంగా చూస్తూనేవున్నాం.

లేకుంటే "భారత రాష్ట్రం కాదు, హిందూరాష్ట్రమే మనకు కావాలి"నది. కరకు ఈ దేశంలో హిందువులే అల్ప సంఖ్యాకులైపోతారు. సంఖ్య స్థాపుంచే అన్యాయంకదా. అని రాష్ట్రీయ స్వయం సేవకసంఘ నాయకులైన బాలాసాహెబ్ దేవరస్ అనడంలో అర్థమేమిటి? కబు బ నియంత్రణకై చైనాలో చేసినట్లు చేయడమేమార్గం. గ్రహించేవారికి సౌకర్యాలు సన్మానాలు. ఇతరులకు అనేక విధాలైన దండనంతప్పవు ప్రతుక్కా, ప్రజలు

# మతాల పేర రాజ్యాలా? మానవ సమస్యలకు పరిష్కారం మతగ్రంథాలలో దొరుకుతుందా? ఎక్కడిదీ పిచ్చి సిద్ధాంతం? ఎవరిదీ వెర్రివేదాంతం?

కలిసి పెరయెత్తున పరిష్కరించడమే జనాభా పెరుగుదలకు నిరగుస్తు:

ఇటీవలే ముస్లిముల కోసం జనాబ్. ఎ. ఇస్లాం. ఇత్తెహాదిల్ ముసిల్మీన్ సంటి సంస్థ స్థాపన చేస్తున్నట్లు. తమ సంస్థ

—కొరవ 10 వ పేజీలో


FROM TODAY THIS STABILSER

IS GUARENTEED

FOR THREE \EARS




A Product of Nellore

We are 100% Confidant of our Product

We are always at Your Service

CONTACT; PHONE : 935

DIGITAL DATA CORPORATION

POLCIE OFFICE ROAD

DARGAMITTA NELLORE - 524003



గోల్డ్ కవరింగ్ నగలకు,

ఫాన్సీ గాజులకు,

దేవి జ్యూయలరి సెంటర్

చిన్న బజారు - నెల్లూరు.



అభివందన కుసుమాంజలి



సూళ్ళూరుపేట కోఆపరేటివ్ హౌస్‌బిల్డింగ్ సొసైటీకి మమ్మలనందర్నీ డైరెక్టర్లుగా ఏకగ్రీవంగా ఎన్నికచేయించిన మా అధ్యక్షులు శ్రీ వాకిచెర్ల మాధవరావుగార్కి మా హృదయపూర్వ కాభివందనాలు.

ఇట్లు

రావి రమణయ్య సి. వి. నారాయణరావు

యన్ వి రమణయ్య. వి. యం. కె. గాంధీ

వై. జయచంద్రారెడ్డి టి. కాళప్పరెడ్డి ఎ. సుధాకర రావు, బి రఘుపతి.

# 'స్వాముల రాజ్యం'?

రాజమండ్రిలో ఎందరో స్వాముల వారట. వారి ఆశీస్సుల కోసం సాక్షాత్తు ప్రధాని ఇందిరాగాంధీయే రాజమండ్రి రావలసిందట. అలాగే ఆమె ఢిల్లీలో పర్యటనలో వుండి పోవడం చేత రాలేక పోయారట. ఆమె తరఫున కేంద్ర హోంశాఖ మంత్రి శ్రీ జైల్‌సింగ్ మొన్న 3 తేదీ రాజమండ్రి వచ్చి స్వామివార్ని సేవించుకొని, వారి 'ఉప దేశం' స్వీకరించి వెళ్ళారు. వచ్చిన వారు కేంద్ర హోంశాఖ మంత్రి గనుక, ఇక రాష్ట్రమంత్రులు, శాసన సభ్యులు, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ ఉన్నతోద్యోగులు తక్కువగల వరి వారం యాత్రలా వెంటరావడం. వారూ ఆయనతో పాటు స్వామివార్ని సేవించి తరించడం మామూలే. ఇందుకు ఇన్ని మూడు లక్షలని ఒక అంచనా!

ఇక్కడ ఆశ్చర్యకరమైనది ముఖ్యంకాదు పాలకులలో ఈరోజున దేశాన్ని ఎటువైపు తీసుకపోతూంది, సమాజంమీద ఏ ప్రభావం కల్గిస్తూంది పాలనా యంత్రాంగాన్ని ఏ దారికి మర లిస్తూంది అన్నవి ఇక్కడ ప్రధానంగా గమనించవలసిన విషయాలు. ఒక్క రాజమండ్రి సంఘటనమాత్రమే కాదు మేమిక్కడ ప్రస్తావిస్తున్నది. ఇటీవలికాలంలో దేశ రాజకీయాలమీద స్వామీజీలు, బాబాల ప్రభావం, పలుకుబడి విపరీతమైపోయినట్లు వింటు న్నాము. ఢిల్లీలో అయితే ఈ స్వామీజీలు మంత్రులనే శాసించగల్గుతున్నారట; పరిపాలనలో కీలకమైన నిర్ణయాలకు కారకులు కాగల్గుతున్నారట. అక్కడ 'రైవల్యాన్ని'గా చెలామణి అవుతున్నవార్ని సంప్రదించనిదే ఏ నిర్ణయాలూ జరగడం లేదట. కనుక మంత్రివర్గ విస్తరణా లో నైతేం వారి సంకల్పం సాయంతో తమకు కోరిన మంత్రిత్వశాఖలు పొందు తున్నారు. ఇక రాష్ట్రాలలో సరేసరి. ప్రతిముఖ్యమంత్రికి, ప్రతిమంత్రికి ఎవరో ఒక స్వామివారో, బాబా గారో, అమ్మవారో ప్రత్యేకంగా వుండటం మామూలైపోయింది. మంత్రుల అధికారపర్యటనలు చేసేటప్పుడు స్వాములను దర్శించుకోవడానికి పోవడం, వారితోపాటు అధికార యంత్రాంగమంతా కదలిరావడం సర్వసాధారణమై పోయింది.

అంతేకాదు. కొంతమంది పదవీ లాలసులు తమకు 'అధికార యోగం' పట్టాలనో, లేక తమ అధికారయోగం దీర్ఘకాలాలపాటు నిలవాలనో; లేదా తమ ప్రత్యర్థి పదభ్రష్టుడు కావాలనో, అప్రతిష్ఠపాలు కావాలనో జప తపాలు, యజ్ఞయాగాదులు జరిపించడం కూడా రాజకీయ రంగంలో - ముఖ్యంగా ఉత్తరాది రాష్ట్రాలలో - ఎక్కువగా వుండటం. కొందరైతే అందుకు క్షుద్రవిద్యలకు కూడా పాల్పడు తున్నట్లు పత్రికలు రాస్తున్నాయి.

ఇది చూస్తుంటే ఈ దేశం ఏమై పోతుందా ఎటువైపు పోతుందా అన్న సంశయం రాకమానదు. ఆశ్చర్యమేమీ లేదు దేశాన్ని నడిపించవలసినవారు, ప్రజలను పాలించవలసినవారే ఈ మూఢనమ్మకాలకు లోనవుతుంటే, ఇక సామాన్యులేమవుతారన్న సంశయం కల్గక మానదు.

ఎవరి నమ్మకాలు వారికుంటాయి. కొందరు దేవుణ్ణి గుడ్డిగా నమ్ముతామంటారు. అందులోనే మానసిక శాంతి వుందని విశ్వసిస్తారు. మరికొందరు దేవుణ్ణి మూర్ఖంగా విశ్వసించరు - ప్రశ్నిస్తారు; శాస్త్రీయ పరిశీలన జరిపినదాన్నిమాత్రమే నమ్ముతామంటారు. ఈ ఆస్తిక నాస్తిక వాదం ఈనాటిదికాదు. ప్రజల స్వరూపాన్ని బట్టి ఈ నమ్మకాలు ఏర్పడుతుంటాయి, మారుతూనే వుంటాయి. ఆ విషయం అటుంచండి. కాని వ్యక్తిగతమైన ఈ నమ్మకాలను సమాజం మొత్తమ్మీద రుద్దడంమాత్రం న్యాయంకాదు. పాల కులకు ఏవో నమ్మకాలుండవచ్చు. కాని వాటి తమకే పరిమితం చేసు కోవడం పాలనా యంత్రాంగంలో, విధానంలో వాటి ప్రవేశం. ప్రభావం కూడావుంటే అది ఆరోగ్యకరమైన ధోరణికాదు. మంత్రికాని, ముఖ్య మంత్రిగాని ప్రధానమంత్రి నీ ఏ ఒక్క మతానికో పరిమితులై వ్యవహరించడం ఏ రీతి మంచిదికాదు పైగా ఈ స్వాములు, బాబాలు ప్రధా నంలోనది. కాను, తమతోపాటు ప్రభుత్వాలను వారికి ప్రభావితం చేయిస్తే, ఇక దేశం ఏమౌతుంది?

ప్రజాస్వామ్యంగా, పాలనవ్యవస్థలో వున్నవారు తమ వ్యక్తిగత నమ్మకా లను పీఠిన పెట్టడం శ్రేయస్కరం కాదు. దీనివల్ల దుష్పరిణామాలు కల్గ తాయి ఇది మన పాలకులు గుర్తించ లేకపోతే మనదిక సోషలిస్టు రాజ్యం కాదు, స్వాములరాజ్యంఅవుతుంది! ★

జమీన్ రైతు

# సుప్రీంకోర్టు బెంచికి హైదరాబాదే అనువైన కేంద్రం!

దక్షిణాదిలో సుప్రీంకోర్టు బెంచి నెల కొల్పాలన్న ఆలోచన కేంద్రప్రభుత్వానికి కల్గడం చాలా సంతోషించదగిన విషయం. దేశ న్యాయవ్యవస్థకంతటికి మకుటాయ మానమైన ఉన్నత న్యాయస్థానాన్ని, ప్రజ లకు దగ్గరచేసే ప్రతిపాదన అందరూ హర్షించదగినదే.

మనది చాలా విశాలమైనదేశం అందు వల్ల సుప్రీంకోర్టువంటి ఉన్నత న్యాయ స్థానానికి న్యాయార్థులై వెళ్ళడం పేద, మధ్య తరగతి ప్రజలకు దుస్సాధ్యంగా వుంది. ఈ స్థితిలో, సుప్రీంకోర్టు బెంచి దక్షిణాదిలో ఏర్పాటుచేస్తే, అది నాలుగు రాష్ట్రాల ప్రజలకు ఎంతో సౌకర్య వంతంగా వుంటుంది.

ఈ సందర్భంగా మన ఆంధ్ర నాయ కులకొక విన్నపం. సుప్రీంకోర్టు బెంచికి

## జనవాణి

హైదరాబాదు తగినస్థలం ఒక్క ఆంధ్ర ప్రాంతం ప్రజలకేకాదు, దక్షిణాదిరాష్ట్రా లన్నింటికీ హైదరాబాదు కేంద్రస్థానం; అనువైన స్థలం. సుప్రీంకోర్టు బెంచి వుండడం, రాష్ట్రానికి గౌరవప్రదంకూడా! ఈ స్థితిలో ఈ కార్యం సాధించడానికి మన నాయకులు తీవ్రంగా కృషిచేయడం అవ సరం. కేంద్ర న్యాయమంత్రి ఆంధ్రుడు. ఆయనను ఒప్పించి, మెప్పించే బాధ్యత ఆంధ్ర ఎం.పి లది. వారు రాష్ట్రానికి ఈ మేలైనా చేయాలి.

—డాక్టర్ కటారి మునుస్వామి
సూళ్ళూరుపేట

## ఏమిటీ గుడ్డిదర్బార్?

దసరా సెలవులు సెప్టెంబరు 30 తేది వరకు అని నెల్లూరుజిల్లా విద్యాశాఖ,

—కొరవ 10 వ పేజీలో

## యూనివర్సల్ కాలేజి

రాయాజీవీధి - నెల్లూరు.

B. A /B. Com Entrance

విద్యార్థుల ఘనవిజయం!! (పాస్ - 90%)

జూన్ 1981 - 23 మందికి - 21 మంది

| | | | | | |
|---|---|---|---|---|---|
| 3312 | 644 | 2965 | 631 | 6830 | 6851 |
| 5768 | 6687 | 2319 | 574 | 5545 | 5547 |
| 6856 | 4748 | 3281 | 6604 | 4813 | 6438 |
| 6802 | 4797 | 1264. | | | |

15-10-81 తేది నుండి 1 & 2 B.A./B. Com. తరగతులు ప్రారంభమగును - వెంటనేచేరండి.

M. AROGYAM, M. A., (Litt.)
ప్రిన్సిపాల్

రైతు శ్రేయోభిలాషి, నిజాయితీపరుడు
అక్రమం అన్యాయాలకు బద్ధవిరోధి

## మునుకూరు సుందరరామరెడ్డిగారు

29-9-81 తేది రాత్రి స్వర్గస్తులైరి.

వారి ఉత్తరక్రియలు

13-10-81 తేది శిలాప్రతిష్ఠ
14-10-81 తేది పందిలిరేవు
15-10-81 తేది సపిండీకరణము

మునునూరువారిపాళెంలో మా స్వగృహమున జరుగును, కావున తెలుపడమైనది

—కుమారుడు రవికుమార్ రెడ్డి
మరియు బంధుమిత్రులు.



# కావలి దొంగలకు పోలీసంటే అలుసైపోయింది!

కావలి దొంగలు మరీ గుండెలుతీసిన బంట్లు అవుతున్నారు. పోలీసులంటే వాళ్లకు వణుకుతున్నా పరిపైపోయి, అలుసైపోయినట్టుంది. కాకపోతే, పోలీసులమీదనే

**జిల్లావార్తలు**

దౌర్జన్యానికి ఒడిగట్టారా వారు. దీని మహిమ ఏమని చెప్పాలి!

మొన్న 27 తేదీ ఉదయం కావలిలో ముగ్గురు నేరస్తులు పోలీసులమీద తిరగబడి కత్తితో పొడవబోయారట. ఈ నేర స్వభావం. గుర్రంకొండ దాస్కరరావు, ఉప్పు శ్రీరాములు, గుర్రంకొండ ప్రభాకర్ దారా శేషమల్లో మర్ధాయిలట. వారిని పట్టుకోవడానికి పోలీసులు చాలాకాలంనుంచి ప్రయత్నం చేస్తున్నారు. 27 తేదీ ఉదయం ఈ ముగ్గురూ దొరలమాదిరి కావలి పర్ప్రాంతంలో పోతుంటారట. అది చూసి ఒక పోలీసు అధికారి, మరొక ఇద్దరు కానిస్టేబిళ్లు వారిని పట్టుకోవడానికి ప్రయత్నించారట. అంతే. ఆ నేరస్తులు ఉగ్రులైపోయి పోలీసులమీద తిరగబడ్డారట.

ముందుగా ఒకరు గడ్డపార తీసుకొని పైపడ్డారట; ఈలోగా ఇంకొకరు బొడ్డునుంచి కత్తిలాగి పోలీసులను పొడవబోయారట. అదృష్టంలో ప్రాణాపాయం

—కొరవ 8 వ పేజీలో

## యల్లాయపాలెం గ్రామపంచాయితీ కార్యాలయం

# టెండరు నోటీసు

Roc No. 160/81 Date 17-9-81

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు సీలువేసిన టెండర్లు తే 12—10—81 ది సాయంత్రం 3 గంటల వరకు యల్లాయపాలెం గ్రామపంచాయితీ కార్యనిర్వాహణాధికారిగారిచే గాని, లేక వారి అనుమతిపొందిన వారిచేగాని స్వీకరించబడును. అదే రోజు హాజరైన టెండరుదార్ల సమక్షమున 4 గంటలకు తెరువబడును. టెండరు దాఖలు చేయువారు వాటి తోడుగా మాపబడిన ధరావత్తులు చెల్లించి టెండర్లు దాఖలు చేయవలయును. మిగిలిన విషయములు ఆఫీసు పనివేళలలో తెలుసుకొనవచ్చును

— పనుల వివరము —

| ప. నెం. | పని పేరు | ఎస్టిమేటు మొత్తం | చెల్లించవలసిన ధరావత్తు |
|---|---|---|---|
| 1 | బోస్టాఫీసువీధికి గ్రావెలు రోడ్డు వేయుట | 1850 | 92.50 |
| 2. | హరిజనవాడలో చి తనారాయణ ఇంటి నుంచి ఫాండేషను రాయవరకు గ్రావెలు రోడ్డు | 1200 | 60.00 |
| 3 | ఉక్కాల లక్ష్మమ్మ ఇంటి నుంచి దర్మయ్య ఇంటివరకు గ్రావెలు రోడ్డు వేయుట | 1300 | 65.00 |
| 4 | అరుంధతివాడలో మాతమ్మ దేవాలయము నుండి తూర్పు చివరివరకు గ్రావెలు రోడ్డు | 1700 | 85.00 |
| 5 | మాతమ్మ దేవాలయము నుంచి దక్షిణము డొంక వరకు గ్రావెలు రోడ్డు | 1300 | 65.00 |
| 6 | పప్పు సుబ్బరామయ్యవీధికి గ్రావెలు రోడ్డు | 1200 | 60.00 |
| 7. | చింతము చెంచురామయ్య ఇంటి నుంచి గొల్లపాలెము లక్ష్మయ్య ఇంటివరకు గ్రావెల్ రోడ్డు | 900 | 45.00 |
| 8 | మాతమ్మ యింటినుంచి తూర్పు చివరివరకు గ్రావెలు రోడ్డు వేయుట | 1200 | 60.00 |
| 9. | తూర్పు వీధి రామమందిరంనుంచి పంటపాటి వారి రోడ్డువరకు గ్రావెల్ రోడ్డు వేయుట | 1100 | 55.00 |
| 10 | జంగాముల నుంచి కొత్త మసీదు వరకు గ్రావెల్ రోడ్డు వేయుట | 850 | 42 50 |
| 11 | యిమ్మడిశెట్టి మంగమ్మ ఇంటినుంచి హరిజనవాడ దారివరకు గ్రావెలు రోడ్డువేయుట | 1900 | 95.00 |
| 12 | యాదాల గురవయ్య ఇంటి నుంచి దేవాంగపాలెం అరుగురం గ్రావెలు రోడ్డు వేయుట | 900 | 45.00 |
| 13 | దొమ్మరి డ్ల నుండి పంపింగ్ స్టేషను వరకు గ్రావెల్ రోడ్డు వేయుట | 2000 | 100.00 |
| 14 | గరికపాటి వెంకయ్య ఇంటినుంచి ముప్పవరపు చెంచయ్య ఇంటి మీదుగా కె. చినవెంకయ్య ఇంటివరకు గ్రావెలు రోడ్డు వేయుట | 1200 | 60.00 |
| 15 | రామాపురం హరిజనవాడ వీధికి గ్రావెల రోడ్డు వేయుట | 2000 | 100.00 |
| 16 | గ్రామపంచాయితీకి అవసరమైన పి. వి. సి. పైపులు, మరియు స్పెషల్ సైజ పైపులలో సప్లయి చేయుటకు | — | 200.00 |

యం. సుబ్బయ్య, కార్యనిర్వాహణాధికారి
యల్లాయపాలెం గ్రామపంచాయితి.
స్థలము: యల్లాయపాలెం, తే 29 9.81 ది

# ముగ్గురు మంత్రులున్నా శాసనసభ్యుడు గైరుహాజరు!

రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ ఎం. జనార్ధనరెడ్డి వారంరోజులపాటు జిల్లాలో మకాం పెట్టి 4 తేదీ వెళ్ళారు. ఉరుకు పెరుకుల్లు మాదిరి ఉరుకులు, పరుగులతో పర్యటించడం తప్ప. తీరిగ్గా జిల్లా పర్యటన చేయడం జనార్ధనరెడ్డిగారికి అలవాటు లేదు. ఈసారెందువల్లనో అది తప్పింది.

ఈవారం రోజుల పర్యటనలో ముఖ్యమైనవి టౌన్ కార్యక్రమాలే. ముందుగా అవే ముచ్చటించుకుందాం.

1 తేదీ టౌన్‌లో చాలా కార్యక్రమాలు జరిగాయి. ఆరోజు కార్యక్రమాలకు ఒకరికి ముగ్గురు మంత్రులు హాజరయ్యారు.

ఒకరికి ముగ్గురు మంత్రులు టౌన్‌లో తిరుగుతున్నా, టౌన్ శాసనసభ్యుడు శ్రీ కె. వి. సుబ్బారెడ్డి ముఖం తప్పించారు. అది విశేషమనుకుంటే, విశేషమే!

మొదటగా ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో జిల్లా పరిశ్రమల కేంద్రం భవనానికి చిన్నతరహా పరిశ్రమలమంత్రి శ్రీ కె. కేశవరావు పునాదిరాయి వేశారు. దీనికి మూడు లక్షలు ఖర్చవుతుందట.

ఆ దేవళలో ఎమ్మెల్యే శ్రీ జి. సుందరరామయ్య కూడా పాల్గొన్నారు. ఇదీ విశేషమే. పరిశ్రమల కేంద్రం భవనాన్ని, ఒక మూతబడిన పరిశ్రమ ఆవరణంలో

**నెల్లూరులో మంత్రులు**

కట్టారట. ఇది అన్యాయమని సుందరరామయ్య గట్టిగా తెగుల్కొన్నారు. కాయిలా పడిన పరిశ్రమలను అభివృద్ధి పరచడం పోయి, వాటి సమాధి రాళ్ళమీద, 'పరిశ్రమల అభివృద్ధి భవనాలకు' పునాదిరాళ్లు వేయడం, ఏమి అభివృద్ధి అని ఆయన ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు బదులేది?

ఈ సభలో కేశవరావుతోపాటు సినిమాల మంత్రి శ్రీ ఎస్. చంద్రబాబు నాయుడు, జనార్ధనరెడ్డికూడా మాట్లాడారు.

తర్వాత, స్వతంత్రపార్కు దగ్గర కొత్తగా కట్టిన శ్రీమతి దొడ్ల పద్మావతమ్మ మహిళా గ్రంథాలయానికి రెవిన్యూ మంత్రి రిబ్బను కత్తిరించారు. ఈ భవనానికి రెండున్నర లక్షలు ఖర్చయిందట. దాని పారిశ్రామికవేత్తలలో ఒకరుగా గుర్తింపు పొందుతున్న శ్రీ దొడ్ల శేషురెడ్డి ఈ డబ్బంతా విరాళంగా ఇచ్చారు. సభకు చంద్రబాబునాయుడు అధ్యక్షించారు. ఎవరైనా దాత మ్యూజియం భవనానికి విరాళమిస్తే, వారిపేరు పెడతామన్నారు నాయుడుగారు. డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి శ్రీమతి పద్మావతమ్మ చిత్రపటం ఆవిష్కరించారు. మంత్రి కె. కేశవరావు, దొడ్ల శేషురెడ్డిని సన్మానించారు.

మంత్రికుమారుడు శ్రీ పెళ్ళకూరు రామచంద్రారెడ్డి, డాక్టర్ మరుపూరు కోదండరామరెడ్డి, లైబ్రరీల అధ్యక్షుడు శ్రీ ఎం. హరిశ్చంద్రారెడ్డి మాట్లాడారు.

ఈ సభతర్వాత, మంత్రులు ముగ్గురూ

—కొరవ 8 వ పేజీలో



# బిరుదులకు రేషన్ పెట్టండి!

కృష్ణకు 'నటశేఖర' గౌరవాలాను 'నటభూషణ' ఎన్. టి. ఆర్. కు 'విశ్వ విఖ్యాత నటసార్వభౌమ' బిరుదులను ఎవరు యిచ్చారో అవి పొందిన ప్రశ్నించగు లేరు. ఏ అభిమాన సంఘాలవారో, సాంస్కృతిక సంఘాలవారో యిచ్చి వుంటారు తమ అభిమాన పురస్కారంగా. అంతేగాని ఏ ప్రభుత్వమూ యిచ్చింది కాదు.

మన తెలుగు హీరోలు ఇచ్చుకున్న బిరుదుల్తో సరిపెట్టుకుంటే, కొత్తగా వంచలనాన్ని సృష్టిస్తున్న దర్శకుడు కట్టా సుబ్బారావు రెండు వారాల వ్యవధిలో, రెండు బిరుదులు చొప్పున స్వీకరించడం ఆశ్చర్యం వేస్తుంది. ఆయన తొలిచిత్రం విడుదల చేయగానే గుంటూరులోనను కుంటా, 'దర్శకశేఖర' బిరుదాలిచ్చారు. దర్శకశేఖర అంటే దర్శకులందరిలోనూ శ్రేష్ఠుడన్నమాటేకదా! ఈ సెప్టెంబరు నెలలో హైదరాబాద్‌లోని ఒక సాంస్కృతిక సంఘంవారు కట్టా సుబ్బారావును సన్మానించి 'దర్శకోత్తమ' అనే బిరుదు నిచ్చారు. మొదటి బిరుదుకు దీనికి గల వ్యత్యాసమేమిటో బోధపడదు ఇంతటితో ఆగలేదు. అదేనెలలో గుంటూరులో మరో నటుని అభిమానసంఘంవారు కట్టాను సన్మానించి "దర్శక సామ్రాట్" బిరుదు నిచ్చారు. నటసామ్రాట్ బిరుదు ఒక్కదానితోనే ఎంతో గౌరవాన్ని పొందిన అక్కినేని నాగేశ్వరరావును చూసయినా యువతరం నేర్చుకోవాలి. కావాలంటే ఆయనకు యిలాంటి బిరుదులెన్నోవచ్చేవి. బిరుదులకు రేషన్ పెట్టుకోవటం మంచిది.

### తెలుగులో మరో బాలనాగమ్మ

తెలుగులోకి వృత్తిక తొలిరకార్డులో జెమినీవారు కాంచనమాలతో బాలనాగమ్మ చిత్రాన్ని నిర్మించి సంచలనాన్ని సృష్టించారు. ఆరేకాలంలో శాంత వసుంధర వారు మంజులారు కృష్ణారావు మాతృం నశీయగా మరో 'బాలనాగమ్మ' చిత్రాన్ని నిర్మించారు. తదితర్వాత వేదాంతం రాఘవయ్య దర్శకత్వాన ఎన్. టి. ఆర్., ఎస్. వి. రంగారావు, అంజలీదేవిలతో, 'బాలనాగమ్మ' చిత్రం నిర్మించబడింది.

ఇప్పటికి మూడు బాలనాగమ్మల తర్వాత మరొక బాలనాగమ్మ రాబోతోంది. శ్రీదేవి బాలనాగమ్మగా కమల్ హాసన్ బాలవర్ధిరాజుగా నటిస్తున్న ఈ చిత్రం తెలుగు, తమిళ భాషల్లో నిర్మించబడుతూంది. కె. శంకర్ దర్శకత్వం వహిస్తున్నారు.

### కృష్ణ - జయసుధ కాంబినేషన్!

తెలుగు ప్రేక్షకులు నటీనటులను గురించి తెలుసుకోవాలని, వారి అంతరాంతరాలను గ్రహించాలని ఉవ్విళ్ళూరుతుంటారు ప్రేక్షకుల్ని చాలాకాలంగా వేధిస్తున్న సమస్య కృష్ణ సరసన జయసుధ ఎందుకు నాయికగా నటించలేదు అనేది. ఎవరు నటిస్తేనే, అని ప్రేక్షకులు సరిపెట్టుకోరు.

'పండంటి కాపురం'లో జయసుధను తెరకు పరిచయం చేసింది కృష్ణ. ఆమె తండ్రికి విజయనిర్మలకు బంధుత్వంవుంది. ఆ బాంధవ్యం మూలంగా జయసుధ కృష్ణ సరసన నటించలేదని ఊహాగానాలు బయలేరాయి.

కాని ఆ ఊహాగానాలకు యిప్పుడు ఫుల్‌స్టాప్ పడింది. ఆ యిద్దరూ విజయనిర్మల దర్శకత్వంలో డాక్టర్ - సినీయాక్టర్ చిత్రంలో నటించబోతున్నారు. ఈ చిత్రం షూటింగ్ అక్టోబరు ఒకటవతేదిన మద్రాసులో ప్రారంభమయింది.

నటావికి కృష్ణ, జయసుధలు 'దీర్ఘ సుమంగళి', 'మంచేగుండెలు' చిత్రాల్లో నటించారు. కాని ఆ యిద్దరు కలిసి నటించిన సన్నివేశం ఆ రెండుచిత్రాల్లోనూ లేదు. అదీ విశేషం

### రజనీకాంత్‌కు గాయాలు

ప్రముఖనటుడు రజనీకాంత్ ఎ. వి. ఎం. వారు నిర్మిస్తున్న 'పోకిరిరాజా' చిత్రంలో నటిస్తున్నాడు. ఈ చిత్రంలోని స్టంట్ సన్నివేశాలను దర్శకుడు ముత్తు

—కొరవ 8 వ పేజీలో

### కథ పాతదైనా కథనం బాగుంది

తీసగ తీసగ వేపచేదు తియ్యనౌతుందట; కాని చూడగ చూడగ తెలుగుసినిమా మాత్రం చూడముంచెత్తుతున్నది. గొప్పరేదాలకు మన పరిశ్రమ పెట్టింది పేరు. ఒక దర్శకుడు ప్రయోగించిన చిహ్నాన్ని అందరూ కలవరంతో కథ నడిపిస్తాం. చాలా స్వల్పమైన కథ ఇది. అయినా బాధ్యతల చాతుర్యముతో ప్రదర్శించిన కథనాన్ని మనోహరమైన శైలిలో నడిపారు. చిత్రానికి కథతో పాటు

# ముద్దమందారం

ఏదైనా ఒక వినూత్న చిత్రరాజం ప్రవేశపెట్టడమే ఆలస్యం.పొలోమని పరిశ్రమ మొత్తం ఆ మూసలోనే బొమ్మలన్నీ గుద్ది జనంమీదకు విసుర్తారు. అవి ప్రేమ కథలుగాని, జానపదాలుగాని, మరొకటి గాని ఇదే దరువు. ఈ వరవడిలో పడి కొట్టుకపోతుండడంవల్లనే మన దర్శకుల వ్యక్తిగత ప్రతిభ కనుమరుగైపోతున్నది; వ్యక్తిత్వం లోపిస్తున్నది.

ఈమాదిరి మూస చిత్రం ముద్ద మందారం సినీసాహిత్యంలో చేయితిరిగిన రచయిత జంధ్యాల తాను స్వయంగా కథ అల్లుకొని, దర్శకత్వం వహించిన చిత్రం యిది

అప్పుడే అమెరికానుంచి దిగిన ఆయింటి దారు ముద్దులకొడుకు ప్రదీప్, పూలమ్మ కొని ప్రతికే ముద్దులగుమ్మ దుర్గ.వీరిద్దరి మధ్య ప్రేమ, ప్రణయం, పెద్దల ఆటంకాలు, పరిణయం, కష్టాలు, కన్నీళ్లు, దనం రాలేదు; కథను నడిపించిన తీరే కమ్మలవందుగచేసింది.

ఏటా..కి ఇటువంటి కథాంశంగల చిత్రాలు చాలా వచ్చాయి బాలచందర్ దీనికి ఆదిపురుషుడు. ముద్దమందారం కథలోనేకాదు, చిత్రం ఆద్యంతంలో బాలచందర్ ముద్ర పరోక్షంగా కన్పిస్తూనే వుంది

కథలో అపహాస్య అవాస్తవిక అంశాలు చాలావున్నాయి పేరిమికుల వయస్సు చాలాచిన్నది అది దర్శకుడే చెప్తారు ఆ పసి వయస్సులో ప్రేమ పైత్యం కల్గడం అసహజమేమీకాదు; కాని, అది ప్రణయానికి దారితీసి సమాజాన్ని ఎదిరించి నిలవగల మనోస్థైర్యం వారిలో వుంటుందా? ఒకవేళ కల్గించుకున్నా, వారిద్దరిమధ్య ఇంతగాఢ ప్రేమానుబంధం

-కొరవ 8 వ పేజీలో


అందంగా, అన్నిరకాల అచ్చుపనులు సకాలంలో చేసియివ్వగలము.
సినిమా పోస్టర్లు పుస్తకములు, ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీల వారి అన్నిరకములైన స్టేషనరీ మరియు ఫైనాన్సు కంపెనీలవారి స్టేషనరీలను అందంగా అచ్చువేసి యిచ్చుట మా ప్రత్యేకత.

ఒకసారి విచ్చేయండి!

విజయదశమి శుభాకాంక్షలతో

శివరాం ప్రింటర్స్

స్టోన్‌హౌస్‌పేట - నెల్లూరు-2

ఆఫీస్_ 1852 : ఫోన్సు : రెసి_ 529



YUSUFF DRESSES

యూసఫ్ డ్రెస్సెస్

19. జలగం వెంగళరావు బిల్డింగ్స్

ట్రంకురోడ్ - నెల్లూరు.        ఫోన్: 1898

కిడ్స్ లుంగీలు, మైలేడీ బ్రాసియర్సు, నాయుడు హాలు బ్రాసరీలు, ఫ్లెక్స్ ఒ-పాయ్ బ్రాసరీలు మా ప్రత్యేకత-


దయచేసి ఒక్కసారి విచ్చేయ ప్రార్థన

మావద్ద అన్నిరకములైన రెడీమేడ్ దుస్తులు, గౌన్లు, మాక్సీలు, మినీఫ్రాక్స్, స్ట్రెచ్‌లాన్, బాబాసూట్స్, లంగాలు, బనియన్లు, స్కూల్ యూనిఫారములు, సరిక్రొత్త రకములు, అధునాతన డిజైనులలో వివిధ వయస్సులవారికి అందుబాటులో లభించును.

హోల్‌సేలు ధరలకుకూడా మావద్ద లభించును.



తల్లీ పిల్లకి అందించేది...






అపరిమితమైన మెరుపు
ఉతుకులోని రహస్యం
ప్రత్యేకమైన శక్తిగల
సన్‌లైట్ ఉతుకు

రోజూ ఉతికే బట్టలకోసం, ఎంతకీ వదలని మురికిని సహితం వదిలించే దిట్టమైన సబ్బొకటి కావాలి. కాని అది బట్టల్ని పాడుచేయకూడదు, చింపకూడదు. అదే మరి సన్‌లైట్. తరతరాలనుంచీ స్త్రీలకు తెలును—సన్‌లైట్‌లోని ప్రత్యేకమైన ఉతికే శక్తిపైన నిక్షేపంగా ఆధారపడవచ్చని. దాంతో శుభ్రానికి శుభ్రం, సూర్యకాంతిలాంటి మెరుపు. మరోమాట—సన్‌లైట్,బట్టల్ని, వాటిని ఉతికే చేతుల్ని సున్నితంగా ఉంచేలాగ చూసుకుంటుంది. మీ కుటుంబానికి అన్నిటి కన్న మెరుగైన దానినే యివ్వాలి మరి. అదే సన్‌లైట్.

సన్‌లైట్ పళ్ళతరబడి లక్షలాది స్త్రీలు నమ్ముతూ వస్తున్నది

హిందూస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

లింటాస్-SUN.1-303 TL

# ఉద్యోగ జాబితా

(మొదటి పేజీ తరువాత)

వరకు ఒకసారిక్కి రాజకీయ మార్పే ఇక్కడ జరగాలి (గ్రహించవచ్చు)

అనుకున్న సంపాది చిన అంజయ్య ఉలిచిన మంత్రివర్గ విస్తరణ ఒకటి ప్రస్తావించడ లేదు. దీనికి మూలకారణం అయనకే ఉన్నతన వచ్చేటట్లుంటుందనే పరిశీలకులు చెబుతున్నారు.

ఎరెడ్ల భాస్కరరావు ఇరా మంత్రి యూండ్లోనే వుంటూ. రాజకీయాలు నడిపిస్తున్నారు. అంజయ్య వ్యతిరేక పరివారం, కరవల్లకెంపెన్ కు. గా. రీరాజా. కరీనాను హస్తాలే క. ఎరెడ్లవారి అందరూ తమ అన్నాతూ ఉన్నారు.

మంత్రిమండలి వ్యవహారాలు ఇలా వుండగా, ముఖ్యమంత్రికి. కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు కోన ప్రభాకరరావు కూ ప్రచ్ఛన్నయుద్ధం ఆరంభమైంది. తనతో మాటమాత్రమైనా చెప్పకుండా తనమంత్రులను విధిలించిన కార్గిల్లాఖన్ లాగించడం పట్ల అంజయ్య ఆగ్రహంతో ఉన్నాడు తెలిపారు. కోన ప్రభాకరరావు నమ్ముడు మూర్తి ఉపయోగించి పొరపాటు అని. తన్మాకున్నట్లు చెప్పారు. కాని అయన చేతుదలచింది చేస్తున్నారు కాంగ్రెస్ పార్టీకి రోయిన పత్రికను తెప్పిపెట్టాలని, ఐదారేళ్ళూర్వాంఛి కృషి ప్రారంభించారు. కాని అయనకూ తిక్కలు ఎదురౌతున్నవి. కోశాధికారిగా లోకయ్య మ ఎన్నుకోవడంవల్ల మంత్రి మాణిక్ రావు విరమణ తెలిపారట. ఆ పదవి తనకు రావాలని మాణిక్ రావు కోరినా, రాలేదు. ప్రస్తుతం కేశవరావు, మాణిక్ రావులు కాంగ్రెస్ అధ్యక్షుడిపై ధ్వజం ఎత్తుతున్నారు. అయన్ను ముఖ్యమంత్రి కాకుండా చూడాలంటున్నారు.

రాష్ట్రం మాత్రం అసమర్థపాలనతో అవినీతితో కుళ్ళుకంపు కొడుతున్నది. నేను లేస్తే మనిషినికానని అంజయ్య బెదిరింపులు అలవాటుగా మారాయి. ఎయిర్ బస్ మంచి హెలికాప్టర్ కు వచ్చిన అంజయ్య వేంటుకు రావడ కి ఉ.తె.తకాంపో పెడుతున్నారు.

★

## ఖాలిస్తాన్

(1 వ పేజీ తరువాత)

హిందువుల రక్షణ కోసం, ఐక్యత కోసం కృషి చేయదలచుకున్నదని చెప్పడం ఆర్ ఎస్.ఎస్ నాయకులు, వేరువేరు అభిప్రాయమైతే. స్పష్టంగా చెప్పండి. అమాట. వీరసావర్కార్ అందించిన హిందుత్వం సాధన కోసం హైందవులందర్నీ ఏకంచేసి, వారి ప్రాభవం కోసం పోరాడటం తమ సిద్ధాంతమైతే చెప్పండి అమాట అందులో తప్పేమీలేదు. ఇతర ప్రత్యేక మత. సాంఘిక సంస్థల కార్యక్రమాలు తప్పులైతే ఇదీతప్పే. అవన్నీ ఒప్పులైతే ఇది కూడా ఒప్పే.

అట్లయినప్పటికీ, 'రాష్ట్రం' అనగా రాజ్యం, హిందూరాష్ట్రం కానేకాదు అది అరాన. హిందువులెక్కువ సంఖ్యాకులైన దేశంలో హిందూరాష్ట్రం, ముస్లిములెక్కువ సంఖ్యాకులైన దేశంలో ముస్లిం రాష్ట్రం (ఇస్లామీ రిపబ్లిక్), క్రైస్తవం మతంగా వున్న చోట క్రైస్తవ రాష్ట్రం (క్రిస్టియన్ రిపబ్లిక్) రావు రాకూడదు వచ్చినచోం, అవి మనదేశం. ఎందుకంటే. నేటిమనలను హిందువులను. ముస్లిములను, క్రయిస్తవులను ఎదుర్కొనే సమస్యలకు సమాధానాలు ఆయామతాల చరిత్రలలో, దివ్యగ్రంథాలలో దొరకవు. నూత్నంగా ఆలోచించి మనం మార్గాను అన్వేషించవలెను

దివ్యగ్రంథాలలో, మతముల చరిత్రలలో మంచి విషయాలు, 'ఉపదేశా'లు అనేకం వున్నవి. వాటిని అధ్యయనం చేయవలసిందే. కాని, నేటిమన జీవిత సమస్యలకన్నిటికీ వరిష్కారాలు అందులో వున్నవని భావిస్తే తీవ్రమైన ఆశాభంగాన్ని పొందక తప్పదు.

ఆర్.ఎస్.ఎస్.వారి దీక్షను.చిత్తశుద్ధి దేశభక్తిని, త్యాగశీలాన్ని, హైందవధర్మ రక్షణకై పూనికను ఎవరూ శంకించరు. హైందవాన్ని కులరహితం చేయుంది ఉత్తమ మానవీయత విధానంగా హైందవ సంస్కృతిని తీర్చిదిద్దండి. హైందవంపై అన్యాయం, అక్రమవర్తన జరిగితే ఎదిరించండి హిందూసమాజం అంతా మీ వెంట వుంటుంది.

కాని రాష్ట్రం అనగా రాజ్యం జోలికి రాకండి. దాని స్వరూప స్వభావాలను కేవలం హైందవంచేసే పిచ్చి ఆలోచన మాని రాజకీయ సహ్యాదు.ఇదే ఆర్ ఎస్ ఎస్ వరవంతులకు కావాలనేది మా కోరిక..

★

## జనవాణి

(3 వ పేజీ తరువాత)

కావేరీ ఎగ్జామినేషన్ బోర్డువారు పంచతన్మార తంలోనే జిల్లాలోని అన్ని పాఠశాలలకూ వర్తమానం అందజేశారు. ఐతే తర్వాత వారి బుర్రలో మెరుపుమెరిసినట్టుంది; దాంతో 30 తేది ప్రారంభం కావల్సిన పెంప్షల్సు 28 తేదిన్నే ప్రారంభవపులాయని నిర్ణయించారు.

అట్లా నిర్ణయించే అధికారం వారికుంది దాన్నెవరూ కాదనరు. కాని, అనిర్ణయాన్ని సకాలంలో పాఠశాలలకు అందచేయాల్సిన బాధ్యతకూడా నిర్వాహకులకుంది. 28 తేది నుండి పెంపులున్న ఉత్తర్వు 19 తేదిన స్కూళ్ళకు వచ్చాయి.

27 తేది ఆదివారం, సెలవుగనుక, 26 తేదిన్నే ఉత్తర్వు లేరేట్లు దూరాలన్న జంగికత్తా గాలావారిలో ఈ విద్యార్థులకు 28 తేది పెంపుందని 29 తేదిన్నా తెలియ ఇంకా గుడిసెల్లో వుండినారు విద్యార్థులు దీర్ఘంగా ఆలోచించలేరు, విద్యార్థులు కూడా ఎంత అనిశ్చిత పరిస్థితిలో వుంటారో ప్రేరుపుండి వట్టి కోవడం మన దురదృష్టం.

—పేరెందుకులెండి

★

విజయదశమి శుభాకాంక్షలు

## భరణీస్

Readymade Dress Dealers & Tailors
14/14, పేరమీద
ట్రంకు రోడ్డు – నెల్లూరు

## ఆహ్వానము

పెద్దలు నిర్ణయించిన రైతుమహాసభ 10-10-81 తేది ఉదయం 10 గంటలకు నెల్లూరు టౌనుహాల్ లో జరుగును. ఇందుకూరుపేట తాలూకా గ్రామ సర్పంచ్ లు, రైతుసోదరులు, పార్టీలకతీతంగా పేలాదిగా పాల్గొని సభను జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నాము.

ఆల్తూరు సురేంద్ర రెడ్డి
అధ్యక్షుడు ఇందుకూరుపేట తాలూకా రైతుసంఘం.


## జ్ఞానోదయ మహిళా జూనియర్ కళాశాల
వెంకటగిరి టవున్, నెల్లూరు జిల్లా

ఈ క్రింద కనుపరచిన జూనియర్ లెక్చరర్ల ఖాళీలకు అభ్యర్థులు కావలెను స్త్రీలు మాత్రమే ప్రిన్సిపాల్: రిటైర్డు అయినవారు కూడా ఇంగ్లీషు తెలుగు కామర్స్, హిస్టరీ, ఎకనామిక్స్, సివిక్స్, కెమిస్ట్రీ, జువాలజీ, బాటనీ మాథమాటిక్స్ లకు దరఖాస్తులు 16-10-1981 తేది లోపుగా కరెస్పాండెంటుకు పంపవలయును ఒక కాపీ ఆర్ ఐ ఓ నెల్లూరు వారికి పంపవలయును.

బి. నాగయ్య
కరెస్పాండెంటు.

2. జ్ఞానోదయ మహిళా జూనియర్ కాలేజి వెంకటగిరిటవున్ నెల్లూరు జిల్లా జూనియర్ ఇంటర్ మీడియట్ లో ప్రవేశము కోరు విద్యార్థినులు 10-10-1981 లోగా సర్టిఫికేట్లతో నేరుగా రావలయును.




Edited, Printed & Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, Thipparajuvari Street, Nellore-1 (A. P.)